
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5 శ్రీ సత్యసాయి
శుక్రవారం 28 మార్చి 2025

# ధర్మవరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరిక







ధర్మవరం, మార్చి 27 (అనంతప్రభ)

ధర్మవరం పట్టణం పిఆర్టి స్ట్రీట్, 20వ వార్డుకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు శ్రీ అన్నం శ్రీనివాసులు గారు మరియు రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ సాకే అదెప్ప గారు, తమ అనుచరులతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ హరీశ్ బాబు మరియు రూరల్ మండల అధ్యక్షులు శ్రీ గొట్లూరు చంద్ర గారు, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని అనేక మౌలిక సదుపాయాల ప్రగతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు మరింత అభివృద్ధి చేకూర్చేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలీ, పార్టీ లోకి కొత్త సభ్యులు చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతోంది. అలాగే మనమందరం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చెయ్యాలీ, ఎన్నికల అయిపోయిన తర్వాత మనమందరం కలిసి ధర్మవరం నియోజకవర్గాని అభివృద్ధివైపు పరుగులెత్తే విధంగా అందరు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన శ్రీ అన్నం శ్రీనివాసులు గారు, శ్రీ సాకే అదెప్ప గారు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, పార్టీ ఇచ్చే బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, శ్యాం రావు, శంకర్ చంద్ర, నారప్ప, పోతుకుంట రాజు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఆటో యూనియన్ మూర్తి, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిన్న లింగమయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కక్షి పూరిత రాజకీయాలతో వేధింపులకు గురి... మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి




కూడేరు , మార్చి 27 (అనంతప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లో ఉరవకొండ పట్టణంలో వైఎస్ఆర్ సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున ప్రెస్మీట్లో నిర్వహించారు. ఉరవకొండ వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అరాచక పాలన కక్షపూరిత రాజకీయాలు సాగుతున్నాయని పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలను , మేధావులను, వేధింపులకు గురి చేస్తున్నారని వ్యవహారాలను గుట్టు రట్టు కాకుండా జర్నలిస్టులను తమ గుప్పెట్ల పెట్టుకోవాలని అదేవిధంగా నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని అవినీతి అక్రమాలను బయటకు రాకుండా కొంతమంది జర్నలిస్టులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా వైఎస్ఆర్సిపి సీనియర్ నేత, ఉరవకొండ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వాగ్దానాలను నెరవేర్చిలని ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతున్నారని కక్షలు కార్పన్యాలను మాని ప్రజలకు మంచి చేయాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఉరవకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున ఆయన ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనను ఆయన తూర్పారబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ తెలుగుదేశం పార్టీకి ఎక్కడా మెజార్టీ సభ్యులు లేకుండా వైఎస్ఆర్సిపి జడ్పీటీసీలు, ఎంపీటీసీలను బెదిరించి పదవులను కైవసం చేసుకోవాలని చూస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టి ఏడాది కాక మునపే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని ఆయన చెప్పారు. ఉరవకొండ నియోజవర్గంలో కూడా మంత్రి పయ్యావుల కేశవ్ వైఎస్ఆర్సిపి నేతలను పోలీసుల ద్వారా వేధింపులకు గురి చేస్తున్నారని ఏదైనా ప్రశ్నిస్తే వారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజాస్వామ్యంలో ఎవరైతే యాక్టివ్ గా ఉంటారో వారిని స్టేషన్ పిలిపించి పాత కేసులను తిరగదో డుతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘటించాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ప్రెస్మీట్ లో వైస్సార్సీపీ నేతలు పాల్గొన్నారు

# గవర్నమెంట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు క్లినిక్ ను సీజ్ చేయాలి

## దళిత గిరిజన ప్రజా సంఘం అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ డిమాండ్

అనంతపురం, మార్చి 27 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పై చర్యలు తీసుకోండి

విలేకరుల సమావేశంలో దళిత గిరిజన ప్రజా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ మాట్లాడుతూ

అనంతపురం గిల్డప్ సర్వీస్ స్కూల్ ఆపోజిట్లో వెంకటేశ్వరరావు పేరుతో క్లినిక్ నడుపుతున్నాడు. సదరు క్లినిక్ గత 6 సంవత్సరాల నుండి నడుపుతున్నప్పటికీ ఎటువంటి లైసెన్సులు లేవు

డిఎంహెచ్ఓ లైసెన్సు లేనిఇలాంటి క్లినిక్ ను ఎందుకు సీజ్ చేయలేదనిగవర్నమెంట్ రూల్స్ విరుద్ధంగా నడపడం మరియు జిల్లా డి. యమ్. ఎచ్. ఓ. అధికారి కూడా చూసి చూడనానట్లుగా ఉండడం దీనిపైన వెంటనే చర్యలు తీసుకోవాలి లేని యడల అనంతపురం నగరం మేము ధర్నా చేయడానికి సిద్ధం అంటూ దళిత గిరిజన ప్రజా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా వివరిస్తున్న డిఎంహెచ్వోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు




గవర్నమెంట్ జీవో ప్రకారం ఏ హాస్పిటల్ సూపర్నెంట్ అయిన తన పేరు బోర్డు మీద వేసుకొని నడపకూడదని జీవో ఉంది అయినప్పటికీ కూడా అవేవి మాకు పట్టనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెంట్ వెంకటేశ్వరరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన ప్రజా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ డిమాండ్ చేశారు జిల్లాలో ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ సూపరింటెండెంట్ ఉద్యోగిగా ఉంటూ ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా ప్రైవేట్ క్లినిక్ నడుపుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నేను ఎన్.ఆర్.ఐ విభాగ కో-ఆర్డినేటర్ గా నియమితుడినయ్యాను

శింగనమల, మార్చి 27 (అనంతప్రభ)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నేను ఎన్.ఆర్.ఐ విభాగ కో-ఆర్డినేటర్ గా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అధికారికంగా నియమితుడినయ్యాను.

ఈ బాధ్యత నాకు అప్పగించడాన్ని ఎంతో గౌరవంగా, ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే అవకాశం ఇదని నేను నమ్ముతున్నాను. గతంలో జగన్ పాలనకు అంతర్జాతీయంగా ఎంతటి మద్దతు ఉన్నదో అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ మద్దతును మరింత సమర్థంగా సమన్వయం చేయడం, ఎన్.ఆర్.ఐలతో పార్టీకి సుస్థిరమైన సంబంధాన్ని ఏర్పరచడం నా ప్రధాన బాధ్యత.

1. విదేశాల్లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చక్కటి సమన్వయం కల్పించడం.
2. డిజిటల్ ప్రచారం, కార్యక్రమాల ద్వారా పార్టీ అభిప్రాయాన్ని గ్లోబల్ డైస్పోరా వరకు తీసుకెళ్లడం.
3. ప్రతి దేశంలో నమ్మకమైన ఎన్.ఆర్.ఐచాప్టర్లు ఏర్పాటు చేసి, కార్యకర్తలకు స్పష్టమైన మార్గనిర్దేశనం కల్పించడం.
4. పార్టీ పాలనలో అమలు చేసిన జనహితమైన సంక్షేమ పథకాలపై ఎన్.ఆర్.ఐ నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరించడం.



5. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వైఎస్ఆర్సిపి నాయకత్వాన్ని ప్రతిబింబించేలా ఎన్.ఆర్.ఐను భాగసామ్యములుగా మారుస్తూ వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్లడం.

ఈ బాధ్యతను న్యాయంగా, నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మా నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ప్రయాణంలో నాకు తోడుగా ఉండాలని ఆశిస్తున్నాను

# ఫాస్ట్ ఫుడ్ లో పురుగులు... పట్టించుకోని పంచాయితీ అధికారులు

## -25సంవత్సరాలుగా జాడే లేని శానిటరీ అధికారి

ఉరవకొండ, మార్చి 27 (అనంతప్రభ)

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా మారాయి. ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా అమ్మ కాలు సాగిస్తున్నారు. పంచాయితీ అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీలో గత 25 సంవత్సరాలుగా సానిటరీ ఇన్స్పెక్టర్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. పాలకులు ఆ పోస్టును ఖాళీ చేయటంలో చోద్యం చూస్తున్నారు అనే విమర్శలు తలెత్తుతున్నాయి.

ఫాస్ట్ ఫుడ్ ప్రియులు సెంటర్లో లొట్టలేసుకొనే తినే ఆహారం ఎలా ఉందోఒక సారి గమనిస్తే దిమ్మ తిరిగి బొమ్మ కనిపిస్తుంది. తినే ఫుడ్ లో బొద్దింకలొచ్చిన అలాగే సరఫరా చేస్తున్నారు. తాజాగా ఒక వ్యక్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కెళ్ళి పార్సిల్ కట్టించుకున్నారు. ఇంటికెళ్లి చూస్తే అందులో బొద్దింకలొచ్చాయి. ఆయన కంగుతిన్నారు. విక్రతను నిలదీశారు. సానిటరీ అధికారికి ఫిర్యాదు చేస్తామంటే ఆ పోస్తే జాడే లేకపోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితి. సరి కదా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఫాస్ట్ ఫుడ్ విక్రతలపై కఠిన నిబంధనలు విధించి పరిశుభ్రమైన ఆహారాన్ని విక్రయించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఉరవకొండ మేజర్ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం రోజురోజుకు పంచాయతీ పరిధిలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో అశుభ్రతమైన ఆహారం విక్రయిస్తున్నారు కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారు పానీ పూరి కబాబ్ సెంటర్లలో నాన్న తెలియని ఆహారపు వస్తువులను వినియోగిస్తున్నారు సదరు పంచాయతీ అధికారులు మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉరవకొండ లోని పానీ పూరి కబాబ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలి ప్రజలు కోరుచున్నారు అశుభ్రతమైన ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారు

# ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత ఆంధ్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దే

ఉరవకొండ, మార్చి 27 (అనంతప్రభ)

ఉరవకొండ పట్టణం అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సీ.యం

పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు .

మాదిగల 30 సంవత్సరాల పోరాటాల లక్ష్యం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును రాష్ట్ర యూనిట్ గా మంత్రిమండలిలోను మరియు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వాని కి ఇందుకు సహకరించిన


అన్ని శాఖ మంత్రులకు,మరియు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

యస్ సి వర్గీకరణ ఉద్యమం ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగం ఫలితం నేటికీ శుభ ఫలప్రదం కావడం



చాలా సంతోషకరం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వల్లే ఎస్సీలలో విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో సమాన అవకాశాలు దక్కుతాయని అట్టడుగు కులాలు కూడా అభివృద్ధి చెందుతారని, పేదరికం నిర్మూలించవచ్చని, ఎస్సీ సామాజిక వర్గాల్లో మరింత వెనుకబడిన వారికి న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని ఉమ్మడి రాష్ట్రముఖ్య మంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు 2002 -04 మధ్యలో ఎస్సీ వర్గీకరణ చేయగా అప్పుడు 50 వేల మంది మాదిగలకు ఉద్యోగాలు లభించడం

# చలివేంద్రము ఏర్పాటుచేసిన 1990 - 91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు




యాడికి, మార్చి 27 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద గల రాయల్ షూ మార్ట్ నందు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990 - 91 పదవ తరగతి పూర్వ విద్యార్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులతో పాటు గ్రామ ప్రజలకు కూడా ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఈ వేసవి కాలంలో ప్రయాణికులకు, పాదాచారులకు చల్లని నీరు అందిస్తున్నందుకు సంతోషిస్తున్నామని, వేసవి కాలం పూర్తయ్యే వరకు దీనిని నిర్వహిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ప్రజలకు ఇటువంటి మంచి సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న పూర్వ విద్యార్థులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పవన్, బంగారు బాల, చెక్ పోస్ట్ రామయ్య, సత్య, ప్రభాకర్ రెడ్డి, బీమా, ప్రింటింగ్ ప్రెస్ సీనా, నూర్ భాషా,శర్మాస్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కే వై సీ చేయించుకోండి



యాడికి, మార్చి 27 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు యాడికి మండలంలోని ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రేషన్ కార్డ్ లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాడికి మండలంలోని స్టోర్ డీలర్ల దగ్గర ఈ కే వై సీ పెండింగ్ ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితా ఉన్నదని, పెండింగ్ ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులు వెంటనే స్టోర్ డీలర్ల దగ్గర ఈ కేవైసీ చేయించుకోవాలని, అలా ఈకేవైసీ చేయించుకోని వారికి నిత్యవసర సరుకుల పంపిణీ ఏప్రిల్ నెలకు నిలిపివేయబడుతుందని తహసిల్దార్ ప్రతాపరెడ్డి తెలిపారు

# నేడు మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం..



కూడేరు,మార్చి 27 (అనంతప్రభ)

కూడేరు మండలం కేంద్రంలోని నందు శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం కూడేరు. జోడు లింగాలైన పార్వతీ పరమేశ్వరులకు 28వ తేదీ శుక్రవారం మాస శివరాత్రి ప్రదోషకాలంలో అంటే సాయంకాలం వేళలో 4:30 నుండి స్వామివారికి 30 ద్రవ్యాలతో మరియు అన్నాభిషేకము మహాన్యాస ఏకవార రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుపబడును,

నక్షత్ర దోషము, ఏడునాటి శని, జాతకాలకు అంతు దొరకని దోషాలు ఉన్న 11 మాస శివరాత్రులు భక్తాదులు పాల్గొని దోష నివారణ చేసుకోవచ్చునిమనశివపురాణాల్లో చెబుతున్నాయి. కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ప్రవీణ్ స్వామి భక్తులకు తెలియజేశారు.

# చిన్నారి తలసేమియా శస్త్రచికిత్స కోసం రూ.10 లక్షలు మంజూరు



ధర్మవరం, మార్చి27 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో తలసేమియా సమస్యతో బాధపడుతున్న చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి రాజేశ్వరి ల 2 సంవత్సరాల కుమారుడు విష్ణు తేజ గత ఒక సంవత్సరం నుండి తలసేమియా సమస్యతో బాధపడుతుండేవాడు. వైద్యుల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని తమ బాబు చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా వారు కోరారు. హైదరాబాదులోని అమెరికన్ ఆంకాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి శస్త్రచికిత్స కోసం మంత్రిగారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రంతో పాటు మంత్రిగారి లేఖను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఎన్డీఏ కార్యాలయంలో ఆ చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారు ఆసుపత్రి వారిని కోరారని, ఆ చిన్నారి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రిగారు ఆకాంక్షిస్తున్నారని ఆయన తెలియజేశారు. తమ చిన్నారి ప్రాణాలను నిలబెట్టడం కోసం మంత్రివర్యులు సత్య కుమార్ గారు చేసిన సహాయానికి ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు

# దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసం : నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మార్చి 27 (అనంతప్రభ)

దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలోని 42వ డివిజన్ లో కార్పొరేటర్ రహంతుల్లా,43వ డివిజన్ లో సయ్యద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అందించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు.పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న భావనతో రంజాన్ తోఫాలు అందించడం అభినందనీయమన్నారు.ఆయా కార్యక్రమాలలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రా రెడ్డి,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కార్పొరేటర్లు ఇషాక్,కమల్ భూషణ్, శ్రీనివాసులు,మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కాకర్ల శీన,షేక్షావలి, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్ ,సయ్యద్ అమాన్, సయ్యద్ ఉమేరా, కిషోర్, రమణ షేక్ష,జహీర్, దాదు,రామచంద్ర,ఖాజా తదితరులు పాల్గొన్నారు

# గుమ్మేపల్లి లో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం



శింగనమల, మార్చి 27 (అనంతప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీ గుమ్మేపల్లి గ్రామంలో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ మరియు డిపిఓ నాగరాజు నాయుడు ఆదేశానుసారం గుమ్మేపల్లి గ్రామ సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్ నిర్వాహక కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గుమ్మేపల్లి గ్రామంలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాజాత కార్యక్రమంలో గ్రామంలో పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేపట్టాలని ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటాలని ప్రతి ఇంటి దగ్గర పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని తాగునీరు వృధా చేయకూడదని అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు మాజీ సర్పంచ్ నారాయణస్వామి ఓబుళపతి ఓబయ్య లక్ష్మన్న క్రిష్ణమూర్తి శివయ్య ఓబుళపతి మల్లికార్జున బాల్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్...



కళ్యాణదుర్గం, మార్చి 27 (అనంతప్రభ)

కళ్యాణదుర్గం పట్టణంలోని నార్త్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అనంతపురం జిల్లా ఎఫ్ఏ పిటిఓ సెక్రెటరీ జనరల్ గా ఎంపిక కావడం పట్ల అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఎదురవుతున్న అనేక అంశాలపై ప్రాతినిధ్యం వహిస్తూ ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమంలో పోరాడుతున్న రాయల్ వెంకటేష్ కృషి ఆదర్శనీయమని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు 12వ పిఆర్సి కమిటీ తక్షణమే నియామకం జరగాలని పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి కమిటీ తక్షణమే నియామకం జరగాలని డిఏ తదితర బకాయిలు చెల్లించాలని పలు డిమాండ్లతో కూడిన సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ ఏపీటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు అంకితభావంతో ఉపాధ్యాయ వర్గానికి నిరంతరం కృషి చేశారని మునుముందు ఇదేవిధంగా మరింత కృషి చేయాలని ఈ సందర్భంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ముఖద్వారాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు, మార్చి 27 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం లో గురువారం రోజున ఎమ్మెల్యే పరిటాల సునీత మండలంలోని కూటమి ప్రభుత్వం నూతనగా చేపట్టిన నిర్మాణాల ను ప్రారంభోత్సవం చేశారు. పంపనూరు గ్రామము నందు నూతనంగా నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానపు ముఖ ద్వారన్ని సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభోత్సవం అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని, దేవస్థానం ఆధ్వర్యంలో వేసవికాలం నందు భక్తుల సౌకర్యార్థము ధాతల సహాయం తో నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిర్ కూలర్స్ మరియు త్రాగునీరు కొరకు చలివేంద్రమును ప్రారంభించారు.

అనంతరం ఆలయ ఈ. ఓ బి. బాబు మరియు శ్రీ సుబ్రమణ్య సేవ సమితి సభ్యులును ఎమ్మెల్యే సత్కరించే అభినందించారు. స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే సునీతకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదలు అందచేసి వేద ఆశీర్వాదము చేశారు.

ముఖద్వారము నిర్మాణానికి సహకరించిన దాతలను పరిటాల సునీతమ్మ అభినందించి వారిని సత్కరించారు. అనంతరం పంపనూరు దేవాలయం గురించి ప్రసంగిస్తూ ఎంతో మహిమ గల పంపనూరు సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానాన్ని ఆగమశాస్త్ర పరంగా పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేయుటకు దేవదాయ శాఖ మంత్రి వర్యులను కలిసి మరియు అధికారులతో చర్చించి అతి త్వరలో దేవస్థానం అభివృద్ధి పనులు చేపట్టానున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ లక్ష్మీ నాయక్ , మండల అభివృద్ధి అధికారి లక్ష్మీ నరసింహ స్వామి , మండల తెదేపా నాయకులు పంపనూరు గ్రామము పంచాయితీ పెద్దలు, గ్రామ ప్రజలు, మరియు పంపనూరు తాండ పెద్దలు , ప్రజలు , సుబ్రహ్మణ్య సేవ సమితి సభ్యులు, కార్తికేయ గోశాల సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, ఆత్మకూరు మండలం మరియు పంపనూరు గ్రామ పంచాయితీ అధికారులు, ఆలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు ఎస్సై గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

# ఆమిద్యాల, వజ్రకరూర్ పెట్రోల్ బంకుల్లో దొంగల బీభత్సం -రూ 3,70,000/లు దొంగతనం



ఉరవకొండ, మార్చి 27 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో అర్ధరాత్రి దోపిడీ దొంగలు హల్చల్ చేశారు. ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల, పెట్రోల్ బంకు, వజ్రకరూరు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులను సిబ్బందిని బెదిరించి కొట్టి పెట్రోల్ బంక్ లలో 3,70,000 నగదును ఎత్తుకెళ్లారు. ముఖానికి మాస్కులు ధరించి బొలెరో వాహనంలో వచ్చిన దోపిడీ దొంగలు సిబ్బంది మీ బెదిరించి కొట్టి మొత్తం నగదు దోచుకెళ్లారు. సీసీ కెమెరాలు ఉన్న విషయాన్ని గమనించిన దొంగలు సీసీ కెమెరాలు పగలగొట్టి హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకెళ్లిపోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. సీసీ ఫుటేజ్ హార్డ్ డిస్క్ కూడా ఎత్తుకెళ్లిపోవడంతో క్లూస్ టీం ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు



శింగనమల, మార్చి 27 (అనంతప్రభ)

కార్యాలయంలో రూ. 11,50,193 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

# రామగిరి ఉప సర్పంచ్ గా బోయ లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నిక..




పామిడి, మార్చి 27 (అనంతప్రభ)

గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామం నందు ఉప సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా ఎన్నిక కాబడిన బోయ లక్ష్మిదేవి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు తనయుడు యువనేత పామిడి,గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈసందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ ఉప సర్పంచ్ గా ఎన్నిక కావడానికి కృషి చేసిన గ్రామ టీడీపీ నాయకులకు ధన్యవాదములు అలాగే తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమం లో రామగిరి గ్రామ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# రామగిరి లో ప్రజాసామ్యాన్ని అపహాస్యం చేస్తారా..!

- ఎంపీపీ స్థానం కోసం దుర్మార్గానికి పాల్పడతారా
- చట్టాన్ని తన చుట్టంలా వాడుకుంటారా
- సుధాకర్‌యాదవ్ టిడిపి గూండాలను వెంట పెట్టుకుని అరాచకాలు
- వైసిపికి ఓటేస్తున్నారు.మీకు బుద్ధుందా?, పోలీసుల వింత వైఖరి
- మా ఎంపిటిసిలను బెదిరించారు. బలవంతంగా కిడ్నాప్ చేయాలని చూశారు
- పేరూరు-2 ఎంపిటిసి సభ్యురాలు భారతిని బలవంతంగా ఎత్తుకెళ్లారు..
- తెదేపా గుండాల్లారా ఖబడ్దార్. మీ అంతు తేల్చే సమయం దగ్గరలోనే ఉంది.
- ఈరోజు మీది.. రేపు నేను ఎవరిని వదిలిపెట్టం
- గుర్తుపెట్టుకో...మాజీ ఎమ్మెల్యే




రామగిరి మార్చి27 (అనంత ప్రభ)

రామగిరి ఎంపిపి ఎన్నిక విషయంలో పరిటాల కుటుంబం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంపిపి ఎన్నికకు సంబంధించి గురువారం జరిగిన పరిణామాలపై ఆయన మాట్లాడుతూ. 9 మంది ఎంపిటిసి సభ్యుల్లో 8 మంది మా పార్టివారే ఉన్నారు. రామగిరి ఎంపిపి స్థానం మహిళకు రిజర్వ్ అయింది. టిడిపి తరపున బరిలో నిలిచేందకు మహిళ ఎంపిటిసి సభ్యురాలు కూడా లేరు. ఇలాంటి పరిస్థితుల్లో విరమించుకోవాల్సింది పోయి దాదాపు వెయ్యిమంది గూండాలను ఎంపిడిఓ కార్యాలయం చుట్టూ మోహరించారు. ఎస్పి, డిఎస్పి శాంతిభద్రతలను కంట్రోల్ చేయాల్సిన స్థానిక ఎస్ఐ సుధాకర్‌యాదవ్ వింత వైఖరిని ప్రదర్శిస్తూ టిడిపి గూండాలను వెంట పెట్టుకుని అరాచకాలు చేస్తారా.. మా ఎంపిటిసిలను బెదిరించారు. బలవంతంగా కిడ్నాప్ చేయాలని చూశారు.ఎన్నిక సమావేశం కోరం లేక వాయిదా పడింది. హైకోర్ట్ ఆదేశాలతో పోలీసు బందోబస్తు మధ్య మా సభ్యులను తీసుకెళ్తున్నా...అప్పటికే సమావేశం వాయిదా పడిందని తెలిసికూడా మా సభ్యులను మాకు స్వాధీనం చేయలేదు. పెనుకొండ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట హాజరుపరిచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాలంటూ ఒక హైడ్రామాకు తెర తీశారు. దాదాపు రెండుగంటల పాటు పెనుకొండ ఎంఆర్ఓ కార్యాలయంలోనే గడిపారు. సమాచారం అందుకున్న మా పార్టి నాయకులు, కార్యకర్తలకు వెళ్లి అడ్డుకున్నారు. దాదాపు రెండుగంటల పాటు అక్కడా ఇక్కడా తిప్పుకుంటూ సమయం వృథా చేశారు. టిడిపి గూండాలు రౌడీ షీటర్ లను వెంటబెట్టుకుని ఎస్ఐ సుధాకర్‌యాదవ్ అక్కడికి వచ్చారు. అందరి సమక్షంలో మా సభ్యులను బెదిరించారు. మీరెందుకు వైసిపికి ఓటేస్తున్నారు...మీకు బుద్దుందా?, మా వెంట రావాలని వింత వైఖరిని ప్రదర్శిస్తూ మా పార్టీ సభ్యులను బెదిరించారు. చివరకు మా పార్టీకి చెందిన పేరూరు%-%2 ఎంపిటిసి సభ్యురాలు భారతిని బలవంతంగా ఎత్తుకెళ్లారు. సభ్య సమాజం దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. టిడిపి గుండాల్లారా ఖబడ్దార్. మీ అంతు తేల్చాదాకా వదిలిపెట్టను. ఈరోజు నువ్వు రేపు నాది గుర్తుపెట్టుకో ఖబర్దార్ అని ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా రాజకీయం చేయడం చేతకాలేదు. రోజురోజుకు ప్రజాదరణ కోల్పోతున్నారు. మీకు ప్రజలు తగిన గుణపాటం చెబుతారు. రాప్తాడు నియోజకవర్గంలో మీరు చేయని దోపిడి లేదు. చేయని అక్రమాలు లేవు. మీ అక్రమాలను శాంతిభద్రతను కాపాడాల్సిన పోలీస్ అధికారులు పరిటాలకు తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు







# నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%ఱఝస్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..

ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగాంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



# కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కర్పూరం..

కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..

కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..

చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్ట దూరం..

కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..



కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమ-య్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..

మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

# ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.

ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %జు%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.

నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉ పయోగిస్తారు.

కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.

పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూ-రమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.

%ూశ్రీంశీ =ఝు౦% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..

అల్సర్స్..

అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.

యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.

లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.


ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.

ఎలా వాడాలి..

ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

# యంగ్ బ్యూటీలకు కాజల్ అగర్వాల్ ఛాలెంజ్.. లేట్ వయస్సులోనూ ఇలా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తెలుగు ప్రేక్షకులను ఎంతలా అలరించిందో తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల పాటు చలన చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా కనిపిస్తోంది. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే వస్తోంది. 'లక్ష్మి కళ్యాణం', 'చందమామ' వంటి చిత్రాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రాలతోనే ఆడియెన్స్ నుంచి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. తన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. కాజల్ అగర్వాల్ ముంబైలో పుట్టి పెరిగినప్పటికీ టాలీవుడ్ చిత్రాలతోనే మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మహారాష్ట్రలోని బాంబే పట్టణంలో ఈ బ్యూటీ 1985 జూన్ 19న జన్మించింది. వాళ్ల తండ్రి విజయ్ అగర్వాల్ బిజినెస్ మ్యాన్ కావడం విశేషం. ఇక కాజల్ అగర్వాల్ కు తన పొలికలతోనే ఉన్న చెల్లి నిషా అగర్వాల్ కూడా ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె కూడా తెలుగులో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

ఇదిలా ఉంటే.. కాజల్ అగర్వాల్ టాలీవుడ్ లోనే కాదు సౌత్ లోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన సంగతి తెలిసిందే. ఆమె నటనకు దక్షిణాది ఆడియెన్స్ ఎంతో ఫిదా అయ్యారు. టాలీవుడ్ లోని స్టార్ హీరోలు ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, రవితేజ, రానా దగ్గుబాటి... మెగా స్టార్ చిరంజీవితోనూ కూడా నటించే ఛాన్స్ దక్కించుకుంది. బడా హీరోలకు ధీటుగా నటించి మెప్పించింది. తెలుగులోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ అలరిస్తోంది. అయితే, కాజల్ అగర్వాల్ వరుస సినిమాలతో ఓవైపు ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. తన ఫ్యాన్స్ కు ఎప్పుడూ టచ్ లోనే ఉంటూ తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే స్టన్నింగ్ లుక్ లో మెరుస్తూ మైండ్ బ్లాక్ చేస్తోంది. లేట్ వయస్సుల్లోనూ ఈ హీరోయిన్ గ్లామర్ మెరుపులు మెరిపిస్తోంది. కాగా తాజాగా తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ ఫొటోషూట్ తో ఆకట్టుకుంటోంది. బాడీ టైట్ ఫిట్ డ్రెస్ లో గ్లామర్ ను వెదజల్లింది. యంగ్ లుక్ తో స్లిమ్ ఫిట్ అందంతో మైమరిపించింది. అయితే కాజల్ అగర్వాల్ నాలుగు పదుల వయస్సులోనూ ఇంత బ్యూటీఫుల్ లుక్ లో మెరుస్తుండటంతో అభిమానులు పొగడ్తలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను లైక్స్, కామెంట్లతో నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు.

అయితే, కాజల్ అగర్వాల్ 2020లోనే తన స్నేహితుడైన గౌతమ్ కిచ్లును పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కొడుకు నీల్ కిచ్లుకు జన్మనిచ్చి తల్లిగా ప్రమోషన్ పొందింది. కాగా, తన పెళ్లి, ప్రెగ్నెసి తర్వాత కాజల్ రూపసౌందర్యం కాస్తా మారిపోయింది. దీంతో కాజల్ మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటోషూట్ తో వింటేజ్ లుక్ లో మెరియడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆమె గ్లామర్ మెరుపులకు ఫిదా అవుతున్నారు. ఇక కాజల్ అగర్వాల్ చివరిగా 'ఇండియన్ 2' చిత్రంతో అలరించింది. ప్రస్తుతం 'సికందర్', మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు ఇండియన్ 3, ది ఇండియా స్టోరీ వంటి చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గరులో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మామూలు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఎదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పొగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్ధం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్మగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్మగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com